GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
మంగళవారం 23-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఒంటి పూట డ్యూటీలకు పరిమితమైన
# పంచాయితీ సెక్రటరీలు..!?

- మరుగున పడుతున్న గ్రామ పారిశుద్ధ్యం..!?
- ప్రజలు అడిగితే మీటింగ్ ఉందంటూ..మెల్లిగా ఇంటి మార్గం..!
- స్థానికంగా ఉండకుండా హైదరాబాద్, టౌన్ లలో మకాం..!?
- పదకొండు గంటలకు డ్యూటీలకు హాజరు.. ఒంటి గంటకు తిరుగు ప్రయాణం..!?
- అన్నీ తామైన మల్టీపర్పస్ వర్కర్స్.. ఫోన్ ల ద్వారానే ఆపరేటింగ్..!?
- పర్యవేక్షణ శూన్యమే ఇందుకు కారణం.. గ్రామ అభివృద్ధి కోసం నిఘా తప్పక అవసరం..!?
- ఒక్కరిద్దరితో వ్యవస్థకు చెడ్డపేరు.. పని చేసే వారికే అధిక వత్తిడి..!?
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశించిన, అభివృద్ధిని సాధించని పంచాయతీ సెక్రటరీలు..





## బిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం నూతన కమిటీ నియామకం కోసం కసరత్తు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆదిత్య నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కృష్ణ కాలనీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. డివిజన్ పరిధిలో ని వివిధ విభాగాల్లో కమిటీలు వేయటానికి నాయకుల నుండి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. వారి అభిప్రాయాలు, సలహాలు మేరకు కమిటీలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి ముదిరాజ్, లక్ష్మణ్, వెంకటేశ్వర రావు, బాబూమియా, మియాన్,ఇమ్రాన్, సలీమ్, గౌస్, రావూఫ్, సయ్యాద్ ఇమ్రాన్, మోయిన్, రామకృష్ణ, నరసింహ, సుధాకర్, చిన్నా, అర్వింద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్లో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జి హెచ్ ఎం సి కార్పొరేటర్లు డివిజన్,సీనియర్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుని పార్టీ పూర్వవైభవం కోసం కృషి చేస్తాం అని తెలిపారు.




2లో

## నేటి నుంచి పోషణ మాసం

- పోషకాహార లోప నివారణకు శ్రీకారం
- నేటి నుంచి అక్టోబరు 16 వరకు నిర్వహణ
- విజయవంతానికి ప్రత్యేక ప్రణాళికలు
- ఇప్పటికే కింది స్థాయి అధికారులకు దిశా నిర్దేశం
- జిల్లాలో ఐదు ప్రాజెక్టులు, 1,437 కేంద్రాలు



## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన..

## చెరువులను తలపిస్తోన్న రోడ్లు..!

హైదరాబాద్‌లో వాన దంచికొట్టింది. దాదాపు గంటన్నరకుపైగా కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి వరద పోటెత్తడంతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. సోమవారం మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వర్షం కురిసింది. ఎల్‌బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్టలో భారీ వర్షం పడింది. ఖైరతాబాద్, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, ముషీరాబాద్, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో భారీ వర్షం పడగా.. పంజాగుట్ట, శ్రీకృష్ణనగర్‌లో రహదారిపైకి వరద పోటెత్తింది. బాలానగర్, కుత్బుల్లాపూర్, బండ్లగూడజాగీర్, జగద్గిరిగుట్ట, చింతల్, జీడిమెట్ల, గాజులరామారం, రాయదుర్గం, మాదాపూర్, కూకట్‌పల్లి, మూసాపేట, జేఎన్టీయూ, నిజాంపేట, కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడ్డది.దకార్వాన్, టోలీచౌకి, లంగర్‌హౌస్, జియాగూడ, మెహదీపట్నం, బాగ్‌లింగంపల్లి, కవాడిగూడ, చిక్కడపల్లి, విద్యానగర్, రాంనగర్, అడిక్‌మెట్, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, కర్మన్‌ఘాట్, చంపాపేట, సైదాబాద్, సంతోష్‌నగర్‌లో వర్షం కురిసింది. భారీ వర్షాల నేపథ్యంలో రహదారులు జలమయమయ్యాయి. అమీర్‌పేట, శ్రీకృష్ణనగర్‌లో రోడ్లు చెరువులను తలపించాయి. రహదారిపై భారీగా వర్షం నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులుపడ్డారు. వర్షం, వరద నేపథ్యంలో వాహనాలు రోడ్లపై నెమ్మదిగా కదులుతున్నాయి. రాజ్‌భవన్ రహదారిలో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీరు నిలిచింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అమీర్‌పేటలో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీటిలో వాహనదారులు తీవ్ర అవస్థలుపడ్డారు. పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేటలో వర్షం నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కర్వాన్‌లో కురిసిన భారీ కురవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎస్‌ఆర్‌నగర్, మైత్రివనం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ కాగా.. వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీరు.. సోమాజిగూడ కూడలి వద్ద వాహనాలరాకపోకలు స్తంభించాయి.





# 'ఆమె'కు ఆరోగ్యం

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర సర్కారు నడుబిగించింది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఏటా ఏటా నెల రోజుల పాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది పోషణ మాసాన్ని విజయవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార సందేశాన్ని ప్రతీ ఇంటికి పంపనున్నారు. అందుకు సంబంధించి నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రాజెక్టుల వారీగా పోషణ మాసం నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరీ చేసింది. మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్, గూడూరు, మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాజెక్టుల పరిధిలోని 1437 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషణ మాసం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య శాఖ అధికారులతో సమన్వయ సమావేశాలను నిర్వహించారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పోషణ మాసంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి అక్టోబరు 16 వరకు జరుపతలపెట్టిన పోషణ మాసంలో ప్రతీరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రధానంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిశోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం కొనసాగనుంది. ఇందులో ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించనున్నారు. పోషణ మాసం తొలిరోజు సెప్టెంబరు 17న అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, శిశువులు, చిన్నారుల పోషణపై సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పౌష్టికాహార అనుబంధ వంటకాల తయారీపై పోటీలు ఏర్పాటు చేయనున్నారు. 18న కిషోర బాలికలకు పరీక్షలు, పిల్లల కోసం బరువు, ఎత్తు కొలతలు తీయడం అదే విధంగా ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించే విషయంపై అవగాహన, 19న తల్లిదండ్రులతో పోషకాహారం ప్రతిజ్ఞలు, 22న అంగన్‌వాడీ కేంద్రాల్లో బొమ్మల ప్రదర్శనలు, 23న పౌష్టికాహార పదార్థాలపై వినియోగంపై అవగాహన, 24న బిడ్డపుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు పట్టించడంపై అవగాహన సమావేశాలు, 26న పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యంపై పోషణ సమావేశాలు, 29న తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం, 30న స్థానిక వంటలు, చిరు ధాన్యాలు, ఫలాలు, కూరగాయలపై అవగాహన కల్పిస్తారు. అక్టోబరు 2న పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించడం, 3న గ్రామ, వార్డు సభలు, 4న పర్యావరణ రక్షణపై ప్రతిజ్ఞలు, 6న పోషణ లోపం ఉన్న పిల్లల జాబితా తయారు చేయడం, 8న పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన, 9న తక్కువ నూనె, చక్కెర వినియోగంతో తయారు చేసిన వంటకాల ప్రదర్శన , 11న అంగన్‌వాడీ కేంద్రాల శుభ్రత, 13న పాఠశాలల్లో మీరు తినేఆహారం అవగాహన సమావేశాల ఏర్పాటుతో పోషణ మాసం ముగియనుంది.

# ఒంటి పూట డ్యూటీలకు పరిమితమైన పంచాయతీ సెక్రటరీలు..!?

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పల్లెలు పరిశుభ్రంగా ఉండాలన్నా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా, గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమనే చెప్పుకోవాలి.. గ్రామస్థాయిలో పనిచేసే పంచాయతీ అధికారుల పాత్ర లేకపోతే, పల్లెల్లో అభివృద్ధి అంధకారమనే చెప్పుకోవాలి.!? నిధులు సక్రమంగా లేకున్నా, ప్రస్తుతం ఉద్యోగం చెయ్యడం సవాలుగానే మారింది గ్రామాలలో.. ఒకప్పటి శ్రమ, ఒకప్పటి నిక్కచ్చి ప్రస్తుతం పని చేసే అధికారులలో, మందగించిందనే చెప్పుకుంటున్నారు ప్రజలు..!? మర్రిగూడ మండలంలో పని చేసే కొంతమంది పంచాయతీ సెక్రటరీల తీరి, వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా మారిందంటున్నారు అనుభవజ్ఞులు.. స్థానికంగా ఉండాలసిన అధికారులు, హైదరాబాద్ అంటూ టౌన్ అంటూ పరుగులు తీస్తున్నారు.. అక్కడక్కడ పదకొండు గంటలకు డ్యూటీలకు వస్తూ, ఒంటి గంటకే తట్టా బుట్ట సదురుతున్నారు..!? ప్రజలు పని మీద పంచాయతీ కార్యాలయాలకు వచ్చి చూస్తే, చాలా చోట్ల బేదాలకు తాళాలు వేసి ఉంటున్నాయని అంటున్నారు ప్రజలు..!? చరవాణి ద్వారా వివరణ తీసుకోగా, మండలంలో మీటింగ్ ఉందంటూ చెబుతున్నారని వాపోతున్నారు పల్లె ప్రజలు. ఇదంతా నియంత్రించేందుకు ప్రభుత్వం, ఎన్ని విధాలుగా సాంకేతికతను పెంపొందించినప్పటికి, ఈ దుమ్మాలని మాత్రం అడ్డుకట్ట వెయ్యలేక పోతుందనే చెప్పుకోవాలి..!? హాజరు ప్రక్రియలో ఇన్ తప్ప అవుట్ లేదని, అందులో కూడా అనేక రకాలుగా లొసుగులను వాడుకుంటున్నారని ఆరోపిస్తున్నారు..!? ఒక్కో చోట మల్టీపర్పస్ సిబ్బందినే, పంచాయతీ సెక్రటరీల విధులు నిర్వహిస్తూ, వారే గ్రామంలో మోస్తారు సర్పంచ్ వలె పనులు చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి..!? ఉద్యోగం అంటే బాధ్యత లేని కొంతమంది, ఉద్యోగుల వల్లే నిజాయితీగా విధులు నిర్వహించే వారి పేరు కూడా బదునాం అవుతుందని, వారికే అధిక వత్తిడితో బాధ్యతలు పెరుగుతున్నాయని, అనుకొస్తున్నారు మర్రిగూడ మండల ప్రజలు..!? వారి నిర్లక్ష్యం వల్లే గ్రామపరిపాలన, పారిశుధ్యం



మొండికేస్తుందని తెలుస్తుంది..!? ఇదే కాకుండా కొంతమంది పంచాయతీ సెక్రటరీలు, గ్రామ రాజకీయాలలో పాలు పంచుకుంటూ, నాయకుల చెప్పు చేతల్లో విధులు నిర్వహిస్తున్నారు..!? ఓటర్ జాబితా సవరణలో, ఓ గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఓ రాజకీయ నాయకుడి ఇంటికి వెళ్లి, నడి ఇంట్లో కూర్చోని మార్పులు చేర్పులు చెయ్యడం హాస్యాస్పదం..మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశిస్తున్న అభివృద్ధిని, కొంతమంది మర్రిగూడ పంచాయతీ సెక్రటరీలు అందుకోలేక పోతున్నారు..!? ఆయన దృష్టి పెడితే వారి భవితవ్యం ప్రశ్నార్థకమే అంటున్నారు ఆయన గురించి తెలిసిన సీనియర్లు.. గ్రామంలో ఉండకుండా, గంటల వ్యవధి ఉద్యోగమే చేస్తూ భ్రష్టు పట్టిస్తున్నారు..!? మర్రిగూడ మండలంపై ఉన్నత అధికారుల నిఘా లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని అంటున్నారు మర్రిగూడ మండల ప్రజలు.. కొద్ది మంది వల్లే ప్రతి రోజు డ్యూటీ చేసే, పంచాయతీ సెక్రటరీల పేరు కూడా బదునాం అవుతుందంటున్నారు స్థానికులు.!? నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ సెక్రటరీలపై, మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా పూర్తి వివరాలతో మీ ముందుకు..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**

# రామగుండం పోలీస్ కమీషనరేట్ మహిళా, ప్రజా భద్రత... మా పోలీస్ బాధ్యత.

**బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్ 22 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విషబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం మహిళ రక్షణ పోలీసుల బాధ్యత. పోలీసులు ప్రత్యేకంగా నిఘా, పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పిస్తాం అన్నారు. ముఖ్యంగా సాయంత్రం పూట బతుకమ్మలు ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ గా ఉంటూ వెంటనే స్పందించి సహాయం అందిస్తారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయంలో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి పోలీస్ కృషి చేస్తుందని తెలిపారు. దుర్గామాత నవరాత్రి వేడుకలను రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడం కోసం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని సీపీ అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోవబడతాయని హెచ్చరించారు.ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయాల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దన్నారు. పండగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీస్ అధికారులకు సహకరించండి. ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ నిఘా కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ ల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అన్నారు. అదేవిధంగా మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీపీ సూచించారు.

# ప్రారంభమైన శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

- **శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు**
- **శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి మాల ధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు ముత్యాలమ్మ గూడెం కాలనీలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టిచ్చేందుకు ప్రత్యేక అలంకారాలతో కూడిన మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాలను నవరాత్రులు ముగించుకున్న తర్వాత దసరా తెల్లారి ఊరేగింపు ద్వారా శోభయాత్ర నిర్వహించి విజయవాడ కృష్ణా నదిలో ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, బోయ సురేష్, గండూరి రామకృష్ణ, ఐలాపురం నరేష్, చింతపల్లి ప్రవీణ్ కుమార్, సిలువేరు రిశ్వంత్, గండూరి భాను, బొడ్డుపల్లి ఉపేందర్, బత్తుల రమేష్, గూడ అఖిల్, తీగల శ్రీకాంత్, మావిళ్ళ యాదమ్మ, పిల్లి రవి, గూడ సాయి కిరణ్, తీర్పాల గణేష్, చింతపల్లి మహేష్, కొత్తకొండ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా బోర్ మోటర్ రిమోట్ యంత్రాల పంపిణి

**-జాతీయ యువజన అధ్యక్షుడు శివ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో రైతులకు ఉచితంగా బోర్ మోటర్ ఆన్ -ఆఫ్ చేసే అగ్రి రిమోట్ యంత్రాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్ మాట్లాడుతూ రైతులు నిత్యం పంటలకు నీరు అందించే సమయంలో స్టార్టర్ బాక్స్ దగ్గరికి వెళ్లి కరెంటు షాక్, పాము కాటులకు గురై మృతి చెందుతున్నారు. ఈ అగ్రి రిమోట్ యంత్రాల బిగించుకోవడం వలన 2 కి.మీ వరకు రిమోట్ సహాయంతో మోటర్ ఆన్ ఆఫ్ చేసుకోవొచ్చని, దీని వలన రైతు ప్రాణ నష్టాన్ని తగ్గించొచ్చని తెలిపారు. యువత రైతుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కల్వకుర్తి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ అసిస్టెంట్ ప్రణిత, సేవా బృందం సభ్యులు హరీష్, రైతులు పాల్గొన్నారు.



# కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు.

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్ 22 న్యూస్:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాలలో చిన్నారులు రంగు రంగుల పువ్వులతో , కోలాట నృత్యాలతో మన తెలంగాణా సంస్కృతిని ఉట్టిపడేలా అంగ రంగ వైభవంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వినయ్ కుమార్,సౌమ్య గార్లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఆడపడుచులకు మరియు సంస్కృతి,సంప్రదాయాలకు పుట్టినిల్లు అని కొనియాడారు. అదే విధంగా హిందూ బంధు వులకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తలిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదు

**౼ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ 2018లో గత ప్రభుత్వం శంకుస్థాపన చేసిన డబుల్ బెడ్ రూమ్ లు నేటికీ పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయలేదు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదు మా ప్రభుత్వం వస్తే పేదలకు ఇల్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కానీ ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి పేదలకు ఇచ్చే పరిస్థితి లేదు. సంక్రాంతి,దసరా పండుగలు వచ్చిపోతున్న పేదలు సొంతింట్లో పండుగలు జరుపుకునే పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులు వల్ల ఏర్పాటు చేసిన కిటికీలు ఇతర సామాగ్రిని ఎత్తుకపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దాదాపు మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో కొంత పెండింగ్ పనుల వల్ల పేదలకు సొంతింటి ఇల్లు అనేది కలగానే మారింది. గుండ్రంపల్లిలో 56 ఇండ్లు పూర్తి చేసిస్తే 56 కుటుంబాలకు సొంతిల్లు అందజేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ లోనే పెండింగ్ పనులను పూర్తి చేసి వెంటనే అర్హులైన పేదలకు ఇవ్వాలన్నారు. ప్రజా పాలన ప్రజలందరికి ఉపయోగపడే విధంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఆడెపు రమేష్, కూనూరు గణేష్ మండల నాయకులు జోగు గణేష్, కూరాకుల బాలు, జోగు మణి పాల్గొన్నారు





# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు సీఎం అమలు చేయాలి

తెలంగాణ మలి దశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి దసరా కానుక గా సీఎం రేవంత్ రెడ్డి అందజేయాలనీ తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం తాళ్ల వెల్లాంల, గుండ్రంపల్లి, సుంకేనపల్లి గ్రామాల్లో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు జోగు అశోక్, బోడిగే ఆంజయ్య గౌడ్, జోగు లింగస్వామి తో కలిసి పర్యటించి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను కలిసి వారి కుటుంబ మరియు ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం గుండ్రంపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు, మలి దశ ఉద్యమ కారులకు 250 గజాల ప్రభుత్వ స్థలం కల్పించి ఇల్లు మంజూరు చేయాలని, ఉద్యమకారుల గౌరవం రాజకీయంగా, గుర్తింపు ఇవ్వాలని కోరారు. అమరవీరుల కుటుంబాలలు ఉద్యమం సందర్భంగా మరణించిన వారి కుటుంబాలకు ఆదర్శమైన పెన్షన్ కల్పించాలని కోరారు. కానీ ఇవి ఇప్పటివరకు అన్నీ పూర్తిగా నెరవేరలేదనే ఆవేదన వ్యక్తం చేస్తారు. ఉద్యమకారుల హక్కులు, ఆర్థిక భద్రత హామీలను స్పష్టమైన షెడ్యూల్‌తో ప్రణాళిక చేయాలి. హామీలపై పారదర్శక నిర్ణయం ప్రకటించాలి. ఉద్యమకారుల డేటా సేకరణ చేసి అర్హత ఆధారంగా వాటిని అమలు చేయాలి సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలోని నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముకి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి వినతిపత్రం అందజేశారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు సిపిఎం మండల బృందం ఎమ్మెల్యే వేముల వీరేశం ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇళ్ళ స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమి ఇతర అవసరాలకు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం , రైతు వేదికల నిర్మాణాలు జరుపడమే కాకుండా ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు అని తెలిపారు. వెంటనే ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, చిన్న కాపర్తి సిపిఎం నాయకులు రూపని ఇద్దయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, ఈరమళ్ళ మణెమ్మ, రుద్రారపు బిక్షం, కోనేటి శివ కుమార్, చుక్క నర్సింహా, బాలరాజు, సాయి, వెంకటయ్య, సుధాకర్, సైదులు, అండాలు పాల్గొన్నారు.



# బాలా త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గ అమ్మవారు
# ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు



స్వాగతం పలికిన చైర్మన్ మారగోని ఆంజనేయులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే వేముల వీరేశం వేముల పుష్ప దంపతులకు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు వాసుదేవ శర్మ, డైరెక్టర్లు స్వాగతం పలికారు. ఆలయంలో వారు కలశస్థాపన, గణపతి పూజ నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. వేదమంత్రాలతో అర్చకులు వారికి ఆశీర్వచనం అందించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలందరి జీవితాల్లో సంతోషం, ఆనందం, శ్రేయస్సు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయటం పట్ల ఆలయ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. చిట్యాల కూడలిలో ఉన్న అమ్మవారి ఆలయంను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ రంగా వెంకన్న, బాల నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కనకదుర్గ ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ద విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసయ్య, జడల చిన్న మల్లయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య, తేరటపల్లి హనుమంతు, పందిరి గీత రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన మల్లేష్ యాదవ్, దేశపాక రాజేష్, ఏర్పుల పరమేష్, బొబ్బల రాంరెడ్డి, వరకాంతం అమరేందర్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, ఏళ్ల చంద్రశేఖర్, దామనూరి అశోక్, పోషబోయిన నరసింహా, ఆవుల సతీష్, చెరుకుపల్లి శ్రీశైలం, వడ్డేపల్లి కృష్ణయ్య, సల్ల రాజు, రావుల విజయభాస్కర్ రెడ్డి, రెముదాల మధు, దాతలు గడ్డం సురేష్, జనగాం రవీందర్ గౌడ్, దూడల అశోక్ గౌడ్, జెర్రిపోతుల సత్యనారాయణ, అర్చకులు దుర్గేష్ శర్మ, గోవిందు శర్మ, శుభం, సూరజ్, భక్తులు రేగోండ వేణుమాధవ్, వల్లాల చంద్రయ్య, కుమ్మరి దేవి తదితరులు పాల్గొన్నారు.

### తొలిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో తొలిరోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జరిగే ఉత్సవాలకు ఆలయ కమిటీ ఛైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా రోజుల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

ధాన్య లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు, వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తులచే పల్లకి సేవ, దంపతులచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం, పెద్ద మంగళహారతి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్, పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల



అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియాతో పాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు కల్వకుర్తి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పవన్ కళ్యాణ్ “ఓజీ” సినిమా ఫస్ట్ టికెట్ కు రికార్డు ధర





- ఓజీ సినిమా టికెట్స్ కు చౌటుప్పల్ లో వేలం పాట
- రూ. 1, 29, 999 పలికిన బెనిఫిట్ షో టికెట్
- వేలం పాటలో టికెట్ దక్కించుకున్న పవన్ కళ్యాణ్ అభిమాని ఆముదాల పరమేష్.
- జనసేన మండల అధ్యక్షులు: పర్నే శివారెడ్డి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 22, (క్రైమ్ మిర్రర్):** ఈనెల 25న విడుదల కానున్న పవన్ కళ్యాణ్ “ఓజీ” సినిమా బెనిఫిట్ షో మొదటి టికెట్ కు యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఆదివారం వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ నటుడు వినోద్ కుమార్ (వినోదిని) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటాపోటీగా సాగిన వేలం పాటలో పవన్ కళ్యాణ్ అభిమాని ఆముదాల పరమేష్ రూ. 1,29,999 లకు టికెట్ ను దక్కించుకున్నాడు. వేలం పాటలో టికెట్ ను దక్కించుకున్న పవన్ అభిమాని పరమేష్ ఈ డబ్బును జనసేన ఆఫీస్ కు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నటుడు మాట్లాడుతూ.... ఎన్నో చోట్ల సినిమా వేలంపాట జరిగిన ఈ స్థాయిలో ధర పలకడం తెలంగాణలో తెలుగు నటుల అభిమానుల సత్తాను చాటిందని అన్నారు. మరో వైపు ఓజీ సినిమా టికెట్ ని ఏపీలో కూడా పవన్ కళ్యాణ్ అభిమాని జనసేన భీమిలి మండల అధ్యక్షులు నక్క శ్రీధర్ ఓజీ టిక్కెట్ ను రూ. 1.50లక్షలకు కొనుగోలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ని కలిసిన తూరక కాశ నాయకులు- తురక కాశాలను గుర్తించి, అసెంబ్లీలో గళం విప్పండి

- రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్
- మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కి వినతి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ సోమవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ముస్లిం మైనార్టీ వర్గంలోనీ అతి పేదరికంలో జీవిస్తున్న తురక కాశలను గుర్తించి, వారి బతుకుల్లో వెలుగులు నింపాలని, తూరక కాశల గురించి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు కోసం అసెంబ్లీలో గళం విప్పాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారే వరకు అక్రమ అరెస్టులు ఆగవా..?: దశరథ్ నాయక్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** రేవంత్ సర్కార్ మారేంతవరకు అక్రమ అరెస్టుల పర్వం ఆగదా అని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం 420 హామీలను ఇచ్చి అవి నెరవేర్చకపోవడంతో ప్రజలు ప్రశ్నిస్తుంటే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. గిరిజన జాతి పై కాంగ్రెస్ సర్కార్ కక్ష కట్టిందని ఫైరయ్యారు. ఎస్టీ జాబితాలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్న వారందరి మధ్య చిచ్చు పెట్టి పాలనపై దృష్టి పెట్టకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సంఘాలు సోమవారం సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టగా రాష్ట్ర ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనులతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో రానున్న స్థానిక ఎన్నికల్లో అర్థమవుతుందని దశరథ్ నాయక్ హెచ్చరించారు. గిరిజనులతో పెట్టుకున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ మట్టిలో కొట్టుకపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో సుమన్, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి.

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ మాతృమూర్తి బిట్టు అండాలు దశదిన కర్మలో పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించిన...కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగచారి, రాస మల్ల యాదయ్య, చెక్క నరసింహ, చిలువేరు నరసింహ,మినుగు గోపాలు, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి ప్రసాదం ను అందించిన ఉదయ్ కిరణ్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,కేవీ రావు, రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అత్యంత భక్తి , మర్యాద పూర్వకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం వెంకటేశ్వర స్వామివారి దివ్య ఫోటోను కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ లు కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## నిరుపేదలకు.. సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

- లక్కారంలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి
- చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్



**చౌటుప్పల్, సెప్టెంబర్ 22, (క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లో ఉన్న లక్కారం గ్రామానికి చెందిన కానుగు నందిత కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 60వేల చెక్కును చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనారోగ్యాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులు సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలం తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కు సన్మానం..



**కేశంపేట,(క్రైవ్ం మిర్రర్):** ఇటీవల కేశంపేట మండల తహసిల్దార్ గా బదిలీపై వచ్చిన రాజేందర్ రెడ్డిని మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర శ్రవణ్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్** మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రతి మహిళా ప్రత్యేక వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. ప్రత్యేకించి, తెలంగాణ, ఆంధ్ర అనే భేదభావం లేకుండా, ఇది అందరి పండుగ అనే విధంగా ఆటపాటలతో బతుకమ్మ తొలి రోజును ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐక్యం, సంపద నింపాలని నీలిమ హైట్స్ నివాసితులు ఘనంగా కోరుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కంకల చిన్నయ్య చనిపోయారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంటి పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, విజయ డైరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్క లింగం, యూత్ అధ్యక్షులు కిషోర్, యువజన నాయకులు యాదగిరి రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు, కడల శివ, అల్లుడు కృష్ణ, బాల మల్లయ్య, కంకల శివ, ఉన్నారు.

## ముంపు బాధితులకు తక్షణ సాయం, భోజన వసతి కల్పించాలి

హయత్‌నగర్ : ప్రభుత్వం ముంపు బాధితులకు తక్షణ సాయం, భోజన వసతిని కల్పించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్‌లో ముంపునకు గురైన బంజారాకాలనీలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరుచుకుంటూ బాధితులకు తక్షణ సాయం కింద రూ.20 వేలు చెల్లించాలని, వారికి భోజన సౌకర్యం కల్పించాలని కోరారు.

# బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 22:** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## గట్టుప్పలలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీశివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం దేవాలయ అధ్యక్షులు అవ్వారు శ్రీనివాస్ ప్రణవ పతాకావిష్కరణ చేశారు. వేద పండితులు బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ,పురాణ మఠం శివానందం అయ్యవారు, పురాణ మఠం విద్యాసాగర్ అయ్యవారు,పాల పవన్ శర్మ,నిత్య అర్చకులు చెరుపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివాచనం,కలశపూజలు సకల దేవతలకు నిర్వహించి శ్రీ దుర్గాదేవి ప్రతిష్ఠ చేశారు.మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.అర్చకులు అమ్మవారు ఆశీర్వాచనంతోపాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు జెల్ల షణ్ముఖి, దోర్నాల నరేందర్,గంజి కృష్ణయ్య,నామని వెంకటేశం, నారని జగన్,దేవాలయ కార్యవర్గం,భక్తులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం..

**☞ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** గ్రామాలలో యువత చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తర్వాత దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు అందజేసిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న మహిళలకు అందిస్తున్న దసరా కానుకను ఇవ్వడం లేదని అన్నారు. దీంతో గ్రామాల్లో యువకులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పండుగ కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తుండటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,బిఆర్ ఎస్ నాయకులు మురళీధర్ రెడ్డి,జమాల్ ఖాన్,ఎ౦కట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, నవీన్ కుమార్, తోట ఆంజనేయులు,శ్రీనివాస్,పి. అంజిరెడ్డి,జగన్మోహన్ రెడ్డి, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక లేని వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

**ముంపు ప్రాంతాల పర్యటనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ గ్రామం జైశంకర్ కాలనీ, సాయిరాం కాలనీ ముంపుకు గురైన ప్రాంతాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో కనీసం నాలాలలోని మట్టి, చెత్త తొలగించకపోవడం ప్రధాన కారణమని స్పష్టం చేశారు. వర్షాలు పడ్డాక నాలాల దగ్గరికి వెళ్లి పరిశీలించడం కాకుండా, ముందుగానే నాళాలను శుభ్రం చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే కమిషనర్తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు



ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్



కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలానగర్, ఫతే నగర్ డివిజన్ లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.

# బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా జరుపుకోవాలి

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి**



కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ , దసరా పండుగలను ఘనంగా జరుపుకోవాలని పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఉట్ల చంద్ర రెడ్డి తెలిపారు. ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్తీలోని వివిధ కుడళ్లలో ఏర్పాటు చేస్తున్న హైమాస్ట్ ఎల్ఈడి లైట్ల పనులను సోమవారం ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రోజు సాయంత్రం మహిళలు నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరిస్తానని చంద్రారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఫతేనగర్ లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**మహిళలతోపాటు కోలాటమాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

బాలానగర్, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఎంగిలి పూల బతుకమ్మ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కోలాటమాడి వారిని ఉత్తేజపరిచారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మ ఆడి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ తోము శ్రవణ్, నరేంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుతాడి రాములు, కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, నసీర్ భారీ సంఖ్యలో కార్యకర్తలు, మహిళా సోదరమణులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

**బుద్వేల్ రైల్వే స్టేషన్ లో ఆధ్యాత్మిక వాతావరణం**

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు. ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అకారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**11 రోజులు ఆధ్యాత్మిక వాతావరణం...**

నవరాత్రి ఉత్సవాలలో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, శ్లోకాలు జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రాల్లో బతుకమ్మ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తి, ఆనందం, ఆధ్యాత్మికతతో కమ్యూనిటీ భవనం పరిసరాలు సందడిగా మారనుంది.ద

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై, శేరిలింగంపల్లి ప్రజలందరిపై ఉండాలి

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) : శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆలయ ద్వారం పూజ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజకవర్గం నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, పట్వారీ శశిధర్, రవి, జిల్లా గణేష్, ప్రభాకర్, సమ్మ రెడ్డి, సంగమేష్, రెహ్మాన్, శివ, వాసు, తిరుపతి, మోహన్ రెడ్డి, శ్రీనువాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ శ్రీదేవి, శిరీష సత్తూర్, మానెమ్మ, అరుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

**అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజక వర్గం హైదర్ నగర్ లో శరన్నవరాత్రి మొదటి రోజు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి అశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శరన్నవరాత్రి ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ను ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపిహెచ్ బి కాలనీ ఎమ్ఐ జి -4, ధర్మరెడ్డి కాలనీ లో సురునార్ హనుమంత్ యాదవ్ , బొంత వెంకట రమణ యాదవ్ ఆహ్వానం మేరకు నూతన భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ప్రారంభోత్సవానికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుపాద్ నాథ్ ట్రస్టు ఆశ్రమం వారు కె. వెంకటేశ్వర స్వామీజీ, ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, సుర్నర్ యాదవ్, విట్టల్ తధితరులు పాల్గొన్నారు.




జగన్మాత దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బాలాపూర్ లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గ అమ్మవారిని దర్శించుకున్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి అమరేందర్రెడ్డి. దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ రెడ్డిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# మంగపేట మండలాన్ని అభివృద్ధి చేస్తా: మంత్రి సీతక్క





**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంగపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి సీతక్క అన్నారు.సోమవారం మండలంలోని కమలాపురంలో మంత్రి సీతక్క పర్యటించారు. ఎర్రవాగులో ఇటీవల చేపట్టిన చెట్ల తొలగింపు పనులను పరిశీలించి ఎర్రవాగు ముంపు బాధితులైన 40 మంది నిర్వాసిత కుటుంబాలకు చీరలు, దుప్పట్లు అందజేశారు. కమలాపురంలో 15 లక్షల రూపాయలతో నిర్మించే సంత రోడ్డుకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.గంపోనిగూడెం క్రాస్ నుండి గౌరారంవాగు కొత్త బ్రిడ్జి వరకు డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను,2015లో నిర్మించిన పుష్కరఘాట్ గోదావరి వరదలో కొట్టుకుపోయినందున దాని స్థానంలో కొత్త పుష్కరఘాట్ నిర్మించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జలవనరుల శాఖ నుండి 50 కోట్లతో మల్లూరు శ్రీలక్ష్మినసింహాస్వామి ఆలయ అభి వృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.కోమటిపల్లి రోడ్డులోని ముక్కుడు పోశమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్ధం షెడ్లు మరియు 25 పంచాయతీల్లో ఎక్కడ రోడ్లు పాడైన కొత్త రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంబించనున్నట్లు తెలిపారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదలను ఆదుకునేందుకు సిద్దంగా ఉన్నామని మంత్రి సీతక్క తెలిపారు.అనంతరం రాజుపేటలో కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కర్రి నాగేంద్రబాబు తండ్రి మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ధైర్యం చెప్పారు.మంత్రి వెంట మండల అద్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా అద్యక్షుడు అశోక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగ కల్యాణి, గ్రందాలయ సంస్థ ఛైర్మన్ రవిచందర్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## మానవాళికి ప్రాణవాయువు అందిస్తున్న చెట్లను పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గిద్దాం

**కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలందరికీ ప్రాణవాయులందిస్తున్న చెట్లను వారి స్వలాభం కోసం ప్రకటనల బోర్డ్లను చెట్లకు మూలలు కొట్టడం, బ్యానర్లు కట్టడం వంటివి చేయడం దుర్మార్గమైన చర్య అని కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, వివేకానంద నగర్ బీజేపీ అధ్యక్షుడు వంశీ రెడ్డి పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో సేవ పక్వార్ కార్యక్రమాలలో భాగంగా నేడు వివేకానంద నగర్ డివిజన్ లో ఉన్నటువంటి చెట్లకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వాటికి కొట్టిన మేకులను, చెట్లకు చుట్టిన వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి పర్యావరణం కాపాడడానికి చెట్లు ఎంతోగానో దోహదపడుతున్నాయని వాటిని ఇలా నాశనం చేయడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రతి ఒక్కరు వాటిని కాపాడుతూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గతంలో వచ్చిన కరోనా వ్యాధితో సరైన ప్రాణవాయువు అందకపోవడం చేత ఎంతోమంది ప్రాణాలు విడిచారని అలాంటి ఘటనలను పునరావృతం కావద్దు అంటే చెట్లను పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గించాలి వారు పిలుపునిచ్చారు.





## నాటి బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు : శ్రీరాములు అందెల

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయిదుర్గ కాలనీ, బృందావన్ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గడ్డం ఎన్క్లేవ్, ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు, మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణరెడ్డి, మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కడి మధుసూదన్ రెడ్డి, జంగా రెడ్డి, కార్యదర్శి మంజులారాణి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు పర్యటించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని కోటి రత్నం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డ్ లో స్లాబ్ కింది పెచ్చులు కూలిన ప్రదేశంను పరిశీలించారు. యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లిఖిత్ ,సిహెచ్ఓ చరణ్, చిన్న,లతీఫ్,శైలజ ,ఆనంద్ గౌడ్ ,సీతారామ్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాము : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ వర్షాల వలన శ్రీసాయి కాలనీలో ఏర్పడ్డ వరద ముంపు సమాచారాన్ని తెలుసుకొని కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. వర్షాల వలన డ్రైనేజీ సమస్యలు వచ్చాయని వాటికి శాశ్వత పరిష్కారం చూపుతామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమాచారాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి జెసిబిని కాలనీలోకి పంపడం జరిగింది. దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మునిసిపల్ కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ : 2,21,000 ఆదాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారిణీ గాయత్రి ఆధ్వర్యంలో సోమవారం బహిరంగ వేలం పాట నిర్వహించగా 16 వాహనాల ద్వారా వేలం పాటల్లో రూ : 2,21,000 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్టు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాట ద్వారా సమకూరిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, సిబ్బంది జంగయ్య, నార్యా, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



# బీవీఆర్ఐటీ తో జపాన్ "సాగ యూనివర్శిటీ" ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందం







**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22:** సోమవారం బీ వీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జపాన్ దేశం లోని ప్రముఖ సాగ విశ్వవిద్యాలయం, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నదని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే తెలిపారు. ఈ కార్యక్రమానికి సాగా యూనివర్సిటీ, జపాన్ నుండి ప్రొఫెసర్ డా. యుకియో నాగనో మరియు డాక్టర్ అకిహిరో సుజుకి డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, జపాన్ దేశం నుండి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు తమ జపాన్ దేశం వచ్చి ఇంటర్న్షిప్స్ విద్య ఉపాధి అవకాశాలు పొందేందుకు జపాన్ఒక మంచి స్థానమని స్టూడెంట్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందేటందుకు జపాన్ ఒక మంచి అవకాశంకల్పిస్తుందని చెప్పారు. పవర్, ఇంధన రంగాలు, వ్యవసాయం, ప్లాంట్ టెక్నాలజీ, ఐటి రంగం, పర్యావరణం, మేనేజిమెంట్ సైన్సెస్, బయో ఇన్ఫర్మాటిక్స్ డేటా సైన్సెస్ బయో సైన్సెస్ మరియు టెక్నాలజీ ఆవిష్కరణలు విద్య పరిశోధన మరియు మానవ అభివృద్ధిపై అధిక నైపుణ్యం కలిగిన విద్యా మరియు మానవ వనరుల సంస్థ భాగస్వాములు తమకు చాల ముఖ్యామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కె.వి. రాజు గారు మాట్లాడుతూ.. తమ విద్య సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ఎక్కడ మెరుగుగా ఉంటాయో గుర్తించి అటువంటి మంచి అవకాశాలు కల్పించటమే తమ ప్రధాన కర్తవ్యం అని అందుకు అవసరమైన విదేశీ విశ్వవిద్యాలయాలు తమ కళాశాలకు వస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు మంచి ఉజ్వల మైన భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తమ విద్య సంస్థ కృషి నిరంతరం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జపాన్ దేశ సాగ విశ్వవిద్యాలయ ప్రతినిధులు డాక్టర్ అకిహిరో సుజుకి డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, జపాన్ మరియు శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కె వి విష్ణురాజు ఇద్దరు అవగాహనా ఒప్పందలపై సంతకాలు చేశారు. అవగాహనా పత్రాలు మార్చుకోవటం జరిగినది. అనంతరం "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల కు ఈ వేదికపై బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ లోగో నూ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ ను చైర్మన్ మరియు వైస్ చైర్మన్, సాగా యూనివర్సిటీ నుండి విచ్చేసిన డా. అకిహిరో సుజుకి మరియు డా. యుకియో నాగానో సమక్షంలో ప్రారంభించారు. ఈ కేంద్రం విద్యార్థులకు అంతర్జాతీయ విదేశీ భాషా నైపుణ్యాలను అందించి, ఉన్నత విద్య, పరిశోధన, విదేశీ వృత్తి అవకాశాలకు దారి చూపడం లక్ష్యంగా విద్యార్థులకు సహాయ పడుతుందని అందుకోసమే ఈ ఫారిన్ లాంగ్వేజ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ శాస్త్రీయ నృత్యం, జపాన్ సంప్రదాయ నృత్యం, హృద్యమైన జపనీస్ పాటలు కలిపి భారత్-జపాన్ సంస్కృతుల సమన్వయాన్ని అద్భుతంగా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ గారు, డాక్టర్ ఏ రమేష్, వైపర్ ప్రిన్సిపాల్ పరుచూరి సతీష్ చంద్ర, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ డీన్ ఆర్ అండ్ డీ డా. రాజు ఏల్ల, రవి కిరణ్ , ఇండస్ట్రియల్ రిలేషన్స్, జిసాక్ నుంచి కె. ప్రణీత మరియు జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్, ఎ ఓల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

# మహిళా సమాఖ్య కార్యక్రమము



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లో శ్రీ శక్తి భవనములో మహిళా సమాఖ్య కార్యక్రమము నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి లావణ్య మాట్లాడుతూ సంఘబంధ మహిళలతో పోషణ మాసం భాగంలో మహిళలకు పోషణ స్థితి గురించి ప్రతి మహిళ ఆరోగ్యము ఉండడము అంటే సమతుల ఆహారము మిల్లెట్స్ మనం రోజు ఆహారములో తీసుకోవాలని కిచెన్ గార్డెన్ ప్రతి ఇంట్లో పెంచుకోవాలనీ గర్భవతికి నుండి సిక్స్ ఇయర్స్ పిల్లల వరకు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాల్సిందిగా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వివరించారు పిల్లలు పోషణ లోపం లేకుండా ఉండాలి అంటే వయసుకు తగ్గ బరువు బరువు తగ్గ ఎత్తు ప్రతి బిడ్డ ఉండాలి అంటే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిదగ్గర సమతుల ఆహారం ఇవ్వాలి ప్రతి గర్భవతి అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న ఆరోగ్యలక్ష్మిని భోజనం సద్వినియోగం చేసుకోవాలి ఆరోగ్యంగా అన్ని రంగంలో మనం ముందంజలో ఉండాలి మన చేతులు ఏ విధంగా కడుక్కోవాలి అని 8 రకాల హ్యాండ్ వాష్ స్టెప్స్ గురించి కూడా వివరించారు బిడ్డకు పుట్టగానే తల్లిపాలే ఇవ్వాలని ఆరు నెలల వరకు బిడ్డకు పాలు ఇవ్వాలి ఎలాంటి ఇతర పదార్థాలు పెట్టకుండా ఉండాలని ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం పెట్టాలని బిడ్డ ఎదుగుదల అవసరమయ్యేంతగా బిడ్డకు అందించాలని బిడ్డని ఆరోగ్యవంతంగా సమాజంలోకి తీసుకురావాల్సిందిప్రతి మహిళకు బాధ్యత ఉందని మాట్లాడారు ఇందులో పాల్గొన్నవారు ఐసిడిఎస్ ఎ సి డిపో వెంకటమ్మ డివిఎం మోహన్ రెడ్డి ఏ పీఎం శ్రీదేవి సిపి రేణుక జ్యోతి రమాదేవి మండల సమైక్య అధ్యక్షురాలు ఆవుల మాధవి కార్యదర్శి సుధారాణి కవిత భగవాన్ సభ్యులు ఇతరుల మహిళలు తదితరులు పాల్గొన్నారు



## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వరద ముంపు సమస్య

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే వరద ముంపు సమస్య నెలకొందని మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వల్లపు సుభాన్ యాదవ్. భారీ వర్షాల నేపథ్యంలో నాదర్గుల్లోని గ్రీన్ హెూమ్స్ కాలనీలో పర్యటించారు. వరద ముంపు సమస్య నివారణ కోసమే ప్రజా ప్రభుత్వంలో ఎఫ్టిఎల్, బఫర్ జోన్, ఇనాం భూమి లావణి పట్టా వెంచర్లకు పర్మిషన్ ఇవ్వకుండా హైడ్రాని ప్రవేశం పెట్టడం జరిగిందని, హైడ్రావల్ల చెరువులు, బఫర్ జోను, ఎఫ్టిఎల్, ఇతర ప్రభుత్వ భూములు కాపాడి సంరక్షిస్తుందని, గత ప్రభుత్వం వైఫల్య కారణంగానే ఈరోజు అనేకమంది ఈ వరదతో ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టెందుకు ఏర్పాట్లు చేస్తామని సుభాని యాదవ్ తెలిపారు.

## భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దే

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దేనని ప్రముఖ సెమికండక్టర్ నిపుణులు రిసోర్స్ పర్సన్ విఐటీ అమరావతి ప్రొఫెసర్ ప్రభు కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా రూరల్ మండలం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (ఆటోనమస్)లో పీసీబీ డిజైన్ ఎస్సెంటిల్స్ సిములేషన్ అండ్ టెస్టింగ్ అనే అంశం పై పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రభు కుమార్ విఐటీ అమరావతి మాట్లాడుతూ భవిష్యత్తు పూర్తిగా సెమికండక్టర్ల ఆధారంగానే ఉండనుందని అందులో పీసీబీ డిజైన్ కీలక భూమిక వహిస్తుందని అన్నారు. ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్ కి సంబంధించిన స్కీమాటిక్ క్రియేషన్ లేయౌట్ డిజైన్ సిమ్యులేషన్ టెస్టింగ్ వంటి ముఖ్య అంశాలను ఇండస్ట్రీ ప్రమాణాల ఆధారంగా హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం కలిగి ఉండాలి అని అన్నారు. భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దే అని ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాల్లో జరిగే అన్ని సాంకేతిక మార్పులలో సెమికండక్టర్లే కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిసిబి డిజైన్పై శిక్షణ పొందడం ద్వారా ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు అని సెమికండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాలలో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉంటుంది అని ముఖ్యంగా పిసిబి డిజైన్లో ప్రావీణ్యం సంపాదించడం ద్వారా ప్లేస్మెంట్లలో మంచి అవకాశాలు సాధించడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతలను ప్రాక్టికల్ డిజైన్ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తమ ప్రతిభను నిరూపించుకోవడంలో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్లో సెమికండక్టర్ కి పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ రంగంలో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధిస్తే అత్యుత్తమ కెరియర్ ని నిర్మించుకోవచ్చని సూచించారు.

## శివకేశవాలయంలో..'దుర్గాదేవి

- మొదటి రోజు బాలత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివ కేశవాలయంలో గ్రామస్థులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ విగ్రహాన్ని చల్ల మహేష్ రెడ్డి సంధ్య దంపతులు బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో పెద్దఎత్తున అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి అనుగ్రహంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ఆమె యొక్క వివిధ రూపాలైన నవదుర్గలను పూజిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు దుర్గమ్మ బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. త్రిపురిని భార్య త్రిపుర సుందరీ దేవి అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరీదేవి అని అర్థము. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము త్రిపుర సుందరీదేవి అధీనములో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన అమ్మను ఆరాధిస్తే మనో వికారాలు తొలగిపోతాయి, నిత్య సంతోషము కలుగుతుంది.

**నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యమైన అంశాలు:**

నవదుర్గల ఆరాధన: నవరాత్రిలో ప్రతి రోజు దుర్గామాత యొక్క



ఒక రూపానికి అంకితం చేయబడుతుంది. ఈ తొమ్మిది రూపాలను నవదుర్గలు అంటారు. రంగుల ప్రాముఖ్యత: నవరాత్రిలోని ప్రతి రోజు ఒక నిర్దిష్ట రంగును కలిగి ఉంటుంది. భక్తులు ఆ రంగులను ధరించి, ఆయా రోజులకు సంబంధించిన దేవత ఆశీర్వాదాలను కోరుకుంటారు. నైవేద్యాలు: దుర్గామాత అనుగ్రహం పొందడానికి ప్రతి రోజు ప్రత్యేక ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించాల్సి ఉంటుంది. భక్తి కార్యకలాపాలు: ఉపవాసాలు ఉండటం, గర్బా మరియు దండీయా వంటి సాంప్రదాయ నృత్యాలలో పాల్గొనడం వంటివి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉంటాయి. అమ్మవారి పూజ: ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఉదయం, సాయంత్రం రెండు పూటలా పూజిస్తారు

## మునుగోడులో ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

- బాలాత్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యావి.. మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో ఆలయ అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజా కార్యక్రమం నిర్వహించారు.. మొదటిరోజు అమ్మవారు బాలాత్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. విగ్రహదాత బీసం విజయ్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.. ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .యడవల్లి సురేష్ కుమార్,శ్రీరామోజు వెంకటేశ్వర్లు, గిరిధర్,శ్రీనివాస్, పెరుమాల్ల ప్రమోద్ కుమార్,సాయి, రాజీవ్, అర్చకులు శ్రీరామోజు మహేష్,బొల్లోజు శ్రీకాంత్ చారి,తిరందాసు ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.





## శంకర్‌పల్లి యువతి బారాది లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ - వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## నారపల్లిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య.. ర్యాగింగ్ వల్లే చనిపోయాడా?

హైదరాబాద్: మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధిలోని నారపల్లిలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు. అతని బలవన్మరణానికి ర్యాగింగే కారణమని స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరుకు చెందిన జాదవ్ సాయితేజ (19) నారపల్లిలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నారు. అక్కడే ఓ హాస్టల్ ఉంటున్నాడు. ఇటీవల అతనికి సీనియర్ విద్యార్థులతో గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన సాయితేజ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. అయితే ర్యాగింగ్ వల్లే సాయితేజ చనిపోయాడని అతని స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల సీనియర్లు అతడిని మద్యం తాగమని ఒత్తిడి చేసి, బార్‌కు తీసుకెళ్లారని చెప్పారు. అక్కడ వచ్చిన రూ.10 వేల బిల్లును కట్టాలని మరింత ఒత్తిడి చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న సాయితేజ ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ర్యాగింగ్ వల్లే చనిపోయాడా లేదా మరేదైనా కారణం ఉందా అనే కోణంలో ఆరాతీస్తున్నారు.






## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు
- కళాశాల కరస్పాండెంట్ జి. శ్రీనివాస్
- కళాశాల ప్రిన్సిపల్ బి. మహేందర్ రెడ్డి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 22, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కళాశాల కరస్పాండెంట్ జి. శ్రీనివాస్ అన్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ... బతుకమ్మ అనేది మన సంస్కృతిలో అంతర్భాగం అని, విద్యార్థులు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుతూ వాటిని బావితరానికి అందించాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... పూలను దేవతగా కొలిచే ఈ పండుగ ప్రపంచ సంస్కృతి, సంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని పేర్కొన్నారు. ఎంగిలిపూలతో మొదలై, సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగతో పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా మహిళలు, పిల్లాపాపలతో సాంస్కృతిక సందడి నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీలో చేరికలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో 15 కుటుంబాలు తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు బట్టు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు సమక్షంలో తెలంగాణ జన సమితి పార్టీలో చేరినారు. వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ సభ్యత్వం అందజేశారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వం పట్ల ఆకర్షితులై ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరాలంటే కోదండరాం నాయకత్వాన్ని బలోపేతం చేయాలని గ్రామాల్లో పార్టీ సభ్యత్వాలు పూర్తిచేసి కార్యకర్తలను చేర్పించి పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేస్తామన్నారు మండలఅడహాక్ కమిటీ కన్వీనర్ గా పెరికిపల్లి ఎల్లయ్య కో-కన్వీనర్ గా యంద్రతి కొండలరావుని నియమించారు.



# కల్లుగీత కార్పొరేషన్ కు 5 వేల కోట్లు కేటాయించాలి

- KGKS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఈరోజు ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, మొక్కనాగేశ్వరావు, రెడ్డి మల్లవెంకటయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించిన. ఈ జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్రప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ జిల్లాలో కల్లు గీత కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని,ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని,నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమ జిల్లాలో ఏర్పాటు చేయాలని కల్లుగీత కార్మికులకు ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తులు పెట్టుకొని 3 సంవత్సరాలు దాటినప్పటికీ వారికి పెన్షన్ ఇవ్వడం లేదు వెంటనే పింఛన్లు ఇవ్వాలన్నారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,గీతన్న బంధు పేరుతో కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలి.గ్రామాలలో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్టుషాపులను నిరోధించాలి. దశలవారీగా మద్య నిషేధం అమలు చేయాలి అన్నారు. లేనిపక్షంలో గీత కార్మికులందరిని పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమం సాగిస్తామని అన్నారు. ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలని అందులో పొట్టి వంగడాల మొక్కలను నాటాలని కోటి వరాలలో ఇచ్చిన భూములకు తెలంగాణ పాసు పుస్తకాలు సొసైటీ పేరుమీద ఇచ్చి రైతు బంధు పథకం వర్తింపజేయాలని 560 జీవో ప్రకారం కల్లు గీత కార్మికుల ఆధీనంలో ఉంటే ప్రభుత్వం తక్షణమే పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలి .తాటి ఈత చెట్లను నరికిన వారిపై కఠినమైన చట్ట చర్యలు చేపట్టాలని తాటి ఈత చెట్ల పై పూర్తి హక్కు సొసైటీకి గీత కార్మికులకు ఇవ్వాలని ఉపాధి హామీ లో




గతంలో నాటిన తాటి ఈత ఖర్జూర సంరక్షణ బాధ్యత కల్లు సొసైటీలకు ఇవ్వాలని. రోడ్లపై కల్లు అమ్ముకునే గీత కార్మికులకు మండవ షెడ్లను (కల్లు ప్రియులు కూర్చునే విధంగా) ఏర్పాటు చేయాలని . ఏజెన్సీ ఏరియాలో రద్దయిన కల్లు గీత సొసైటీలను పునరుద్ధరించాలి సంక్షేమ పథకాలు అక్కడి గీత కార్మికులకు వర్తింపజేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమ్యూనిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియోను తక్షణమే విడుదల చేయాలని , కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని , కుల గణన చేపట్టి స్థానికసంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ,జిల్లా వృత్తి సంఘాల కన్వీనర్ యర్రా శ్రీనివాసరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, గీత కార్మిక సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ సోమన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గాలి అంజయ్య, కొండం కరుణాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో నిశ్శబ్ద గుండె "సంక్షోభం"

**హైదరాబాద్ :** భారతదేశం నిశ్శబ్ద గుండె సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెద్దవారిలో మాత్రమే కాదు, ఇరవై, ముప్పై, నలభై ఏళ్ల వయస్సులో ఉన్న యువతలోనూ అకస్మాత్తుగా గుండెపోటు మరణాలు వేగంగా పెరుగుతున్నాయి. నిత్యజీవిత అలవాట్లే దీనికి ప్రధాన కారణమవుతున్నాయి. వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, నిరంతర ఒత్తిడి, పొగాకు, మద్యపానం, తగినంత నిద్ర లేకపోవడం గతంలో గుండె వ్యాధులు వృద్ధాప్యంతో సంబంధం కలిగినవిగా భావించేవారు. కానీ ఇప్పుడు హెచ్చరిక లేకుండానే గుండెపోటు దాడులు వస్తున్నాయి. ఆరోగ్యంగా కనిపించే యువకులు ఒక్కసారిగా కుప్ప కూలుతున్నారు. ఆసుపత్రుల్లో చిన్న వయసు రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్‌కు చెందిన కార్డియాలజిస్ట్ డా. పి. ప్రశాంత్ (ఎండీ, డి ఏం కార్డియాలజీ) పేర్కొన్నారు. "ప్రతిరోజూ మా వద్ద గుండెపోటుతో వచ్చే రోగులలో యువకులే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇవి అన్నీ ముందే నివారించగలిగేవి, సమస్య ఆసుపత్రుల్లో లేదు, అది మన ఇళ్లలో, కార్యాలయాల్లో, రోజువారీ అలవాట్లలో ఉంది. చిన్న చిన్న తప్పులు సంవత్సరాలపాటు పునరావృతం అయితే పెద్ద విపత్తు అవుతుందన్నారు. ఆఫీసు ఉద్యోగాలు, గంటల కొద్దీ స్క్రీన్ టైమ్ కారణంగా చాలామంది గంటల తరబడి కూర్చొని ఉంటున్నారు. ఇది ధూమపానం చేసినంత ప్రమాదకరం అని నిపుణులు చెబుతున్నారు. వేయించిన, కొవ్వు ఎక్కువగా ఉన్న, చక్కెర అధికంగా కలిగిన ఆహారం ఇప్పుడు సాధారణమైపోయింది. పనిభారం, ఆర్థిక ఆందోళనలు, డిజిటల్ అలసట కారణంగా ఒత్తిడి హార్మోన్లు ఎప్పుడూ పెరిగి ఉంటాయి. రాత్రిళ్లంతా మెలకువ కారణంగా నిద్ర నాణ్యత తగ్గిపోతోందన్నారు. పొగాకు, ముఖ్యంగా



గుట్కా వంటి వాటి వినియోగం నిశ్శబ్దంగా ధమనులను దెబ్బతీస్తోంది. వీటికి తోడు రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, కాలుష్యం కలిసినప్పుడు ప్రమాదం మరింత ఎక్కువవుతోంది. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, 40 ఏళ్ల లోపు ఉన్నవారిలో గుండెపోటులు పెరుగుతున్నాయి. కొందరు వ్యాయామం చేస్తున్నప్పుడే కుప్పకూలుతుంటే, మరికొందరు ఉద్యోగంలో లేదా ఇంట్లో ఉన్నప్పుడే బలహీనమవుతున్నారు. ఏవైనా స్పష్టమైన లక్షణాలు లేకుండానే ఈ దాడులు వస్తున్నాయి. ఈ మరణాలు నివారించలేనివి కావు. రక్తపోటు, చక్కెర, కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, నిత్యవ్యాయామం, సరిపడా నిద్ర, ఒత్తిడి నియంత్రణ వీటివల్ల గుండెను రక్షించవచ్చు. మద్యపానం తగ్గించడం, పొగాకు మానేయడం, అవసరమైనప్పుడు సీపీఆర్ వంటి అత్యవసర సహాయం తెలిసి ఉండడం ప్రాణాలు కాపాడగలదు. నివారణ అంటే చాలా సాధారణంగా కనిపించవచ్చు రోజూ నడవడం, ఇంటి వంట తినడం, సమయానికి నిద్రపోవడం. కానీ ఇవే ప్రాణాలను కాపాడతాయి. ఈ వరల్డ్ హార్ట్ డేలో సందేశం స్పష్టంగా ఉంది: మన అలవాట్లే మన గుండె భవిష్యత్తును నిర్ణయిస్తున్నాయి. కుటుంబాలు, పాఠశాలలు, కార్యాలయాలు కలిసి ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టిస్తే, ఈ సంక్షోభాన్ని తగ్గించవచ్చు అన్నారు. గుండె ఆరోగ్యం చికిత్సతోనే కాపాడబడదు. జీవనశైలి మార్పులు, అవగాహన, ముందస్తు పరీక్షలు ఇవి తప్పనిసరి. ముఖ్యంగా యువతను కాపాడటానికి సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే అకస్మాత్తుగా గుండెపోటులు రావడం అదృష్టం లేకపోవడం కాదు, మన నిర్లక్ష్యం. ప్రతి రోజు తీసుకునే చిన్న నిర్ణయాలే బలమైన గుండెకు పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు.